VASAVI GROUP
You dream. We deliver.

www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

ఆదివారం, 2.06.2024, హైదరాబాద్ | తెలుగు దిన పత్రిక | సంపుటి: 2, సంచిక: 232



www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

ఆదివారం, 2.06.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 232



## అవతరణ వేడుకంటే...
# గౌరవం ఉందా?

- ఉత్సవాలకు రమ్మంటే 22 పేజీల లేఖ రాస్తారా?
- రాష్ట్రంలో కరెంటు కోతలు లేవు.. అంతరాయాలు ఉన్నాయి
- అవి కూడా బీఆర్ఎస్ అనుకూల అధికారులు సృష్టిస్తున్నవే..
- జూన్ 27 తర్వాత కొత్త పీసీసీ చీఫ్
- చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలపై భారాస అధినేత కేసీఆర్‌కు గౌరవం లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, ఉద్యమకారుడని గుర్తించి వేడుకలకు ఆహ్వానిస్తే 22 పేజీల లేఖ రాయడం ఏంటని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ "ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోనియాగాంధీని ఆహ్వానించేందుకు కూడా అనుమతి తీసుకోవాల్సి వచ్చింది. భారాస నాయకులు అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లాలంటే ఈసీ అనుమతి తీసుకోవాల్సి ఉంది. స్థూపం వద్ద కంచె వేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. రాష్ట్ర గీతంపై ఏ విధంగా అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం తీసుకున్నామో..

....మిగతా 2 లో

# తెలంగాణలో హోరా.. హోరీ!

- కాంగ్రెస్, బీజేపీకి చెరిసగం
- బీఆర్ఎస్‌కు సున్నా
- కాంగ్రెస్ 8, బీజేపీ 8, ఎంఐఎం 1
- మెజార్టీ సంస్థల అభిప్రాయం ఇదే..
- మరో మూడు రోజుల్లో అసలైన ఫలితాలు

2

విశాలభారతి,స్టేట్ బ్యూరో: తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఇందులో కీలక ఘట్టమైన పోలింగ్ ప్రక్రియ మే 13న ముగియగా.. ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. అయితే.. ఓటర్లు ఎలాంటి తీర్పునిచ్చారన్న ఉత్కంఠ.. 19 రోజులుగా కొనసాగుతోంది. అయితే.. ఏడు విడతల్లో జరిగిన ఈ సార్వత్రిక ఎన్నికల్లో చివరి విడత పోలింగ్ ముగిసేవరకు ఎగ్జిట్ పోల్స్ ప్రకటించొద్దన్న ఎన్నికల సంఘం నిబంధనతో.. ఈరోజు వరకు అందరూ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈరోజు చివరి విడత పోలింగ్ ముగియటంతో.. ఆయా సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదల చేయనున్నాయి. తెలంగాణలో మొత్తం 17 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లో ఎవరెవరికి ఎన్ని సీట్లు రానున్నాయన్నది.. ఆయా సంస్థలు సర్వే ఫలితాలు వెల్లడించనున్నాయి. ఫలితాలకు మరో 3 రోజుల సమయం ఉన్న నేపథ్యంలో.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.







## ముస్లిం పాలకుల... ఆనవాళ్లు తొలగించాలి

2

- సీఎంకు దమ్ము, ధైర్యం ఉంటే చేయాలి
- రాష్ట్ర చిహ్నంగా కాకతీయ తోరణం ఉండాల్సిందే
- బీజేపీ వచ్చాక ముస్లిం పాలకుల ఆనవాళ్లు మొత్తం తొలగిస్తాం
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి








విశాలభారతి
GENERAL NEWS
www.ishalabharathi.comy
epaper: vishalabharathi.comy
జనరల్ న్యూస్
Vishalabharathi Telugu Daily
2
ఆదివారం
2.06.2024
హైదరాబాద్



# తెలంగాణ... మీ భిక్ష కాదు

- త్యాగాల ఫలితం
- ఉద్యమాన్ని అవమానిస్తారా?
- రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నారా?
- అమరవీరులకు అంజలి ఘటించారా?
- ఉద్యమకారులను చంపిన చరిత్ర కాంగ్రెస్ ది కాదా..!
- సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ ఘాటు లేఖ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలకు సిద్ధమవుతున్న వేళ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ లేఖ రాశారు. రాష్ట్ర అవతరణ దినో త్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తోన్న దశా బ్ది ఉత్సవాల్లో తమ పార్టీ పాల్గొనదని స్పష్టం చేశా రు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పోకడలను నిరసిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలకు రావాలని ఆహ్వానం పంపిన నేపథ్యంలో ప్రజల పక్షాన బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు.

**లేఖలో ఏం చెప్పారంటే.?**

'తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ పోరాట ఫలితం.. అమరుల త్యాగాల పర్యావసానం. కానీ కాంగ్రెస్ దయాభిక్షగా చేస్తోన్న ప్రచారం నిరసిస్తున్నా. 1969 నుంచి 5 దశాబ్దాలు, భిన్న దశల్లో, భిన్న మార్గాల్లో ఉద్యమ ప్రస్థానం సాగింది. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేస్తే దాగని సత్యం. 1952 ముల్కీ ఉద్యమంలో సిటీ కాలేజీ విద్యార్థులపై కాల్పులు జరిపి వారి ప్రాణాలు పొట్టన పెట్టుకుంది. మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది యువకుల ప్రాణాలను బలిగొన్న పాపం నిశ్చయంగా కాంగ్రెస్ పార్టీదే. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తోన్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని, బీఆర్ఎస్‌తో సహా ఉద్యమకారులు, తెలంగాణ వాదుల అభిప్రాయంగా ఉంది. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న మీ వికృత పోకడలను నిరసిస్తున్నాం. ఇక ముందైనా ఇలాంటి వైఖరి మానుకోవాలి. నిజమైన ప్రగతి, సంక్షేమం కోసం ప్రయత్నించాలి. ఎన్నికల వాగ్దానాలన్నీ త్వరగా నెరవేర్చి ప్రజల మన్ననలు పొందుతారని ఆశిస్తున్నాం.' అని లేఖలో కేసీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమరజ్యోతుల ర్యాలీ పేరిట హైదరాబాద్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అమరుల స్మృతిచిహ్నం వరకు ర్యాలీ సాగింది. ఉత్సవాల్లో భాగంగా మొదట బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించారు. అమరులకు అంజలి ఘటించి కొవ్వొత్తువ్యక్తి గత ద్వేషాలకు తావివ్వకుండా, తెలంగాణ సమాజ ప్రగతి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం అందించిన నిజమైన ప్రజాసంక్షేమ పాలన స్ఫూర్తి అందుకొని ముందుకు సాగడం ద్వారానే ప్రస్తుత ప్రభుత్వం అమరుల ఆకాంక్షలను నెరవేర్చగలదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. లతో కేసీఆర్ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు సహా ప్రజాప్రతినిధులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి రవీంద్రభారతి మీదుగా అమరజ్యోతుల ర్యాలీ సాగించిన నేతలు, కార్యకర్తలు కొవ్వొత్తులతో పెద్దఎత్తున నడిచారు. ర్యాలీ ముందు వివిధ కళారూపాలకు చెందిన పలువురు కళాకారులు తమ ప్రదర్శనలతో పాల్గొన్నారు.

# మూడోసారి... మోడీయే



- మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీజేపీ వైపే మొగ్గు
- ఇండియా కూటమి ప్రభావం రెండు, మూడు రాష్ట్రాలకే పరిమితం
- బీజేపీ 350 పై చిలుకు గెలుస్తుందన్న మెజార్టీ సర్వే సంస్థలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూసిన సార్వత్రిక ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వెలువడుతున్నాయి. వివిధ మీడియా హౌస్‌లు, సర్వే సంస్థలు ప్రజల అభిప్రాయాలను సేకరించి, వాటన్నింటినీ క్రోడీకరించి దేశంలో ఎవరు అధికారంలోకి రాబోతున్నారో అంచనా వేశాయి. ముచ్చటగా మూడోసారి ఎన్డీయే కూటమే అధికారం చేపడుతుందని మెజార్టీ సర్వే సంస్థలు చెబుతున్నాయి. అయితే, ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల మొదటిపేజీ తరువాయి : ప్రచార సమయంలో పదేపదే వల్లించిన 'చార్‌సౌ పార్' సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఎన్డీయే కూటమి కనిష్ఠంగా 281, గరిష్ఠంగా 392 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు జన్‌కీ బాత్, ఇండియా న్యూస్–డీ డైనమిక్స్, రిపబ్లిక్ పీమార్క్, రిపబ్లిక్ భారత్ తదితర సర్వే సంస్థలు వెల్లడించాయి. సీఎన్‌ఎక్స్ సర్వేలో మాత్రం 371 నుంచి 401 సీట్లను ఎన్డీయే కైవసం చేసుకుంటుందని తేలింది. మరోవైపు ఎలాగైనా ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్న లక్ష్యంతో విపక్ష పార్టీలన్నీ కలిసి ఏర్పాటు చేసిన 'ఇండియా కూటమి' అంతగా ప్రభావితం చూపే అవకాశాలు కనిపించడం లేదు. దానికి అనుకూలంగా ఇప్పటివరకు ఒక్క సర్వే కూడా వెల్లడి కాలేదు. వివిధ సంస్థల అంచనాల ప్రకారం 118 నుంచి 154 స్థానాల మధ్య ఇండియా కూటమి కదలాడే అవకాశం ఉంది.

# జూన్4న ఓట్ల లెక్కింపు ప్రారంభం

- కౌంటింగ్ కేంద్రం వద్ద 4 అంచెల భద్రత
- సీఈవో వికాస్ రాజ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని సీఈవో వికాస్రాజ్ తెలిపారు. మొదటగా 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుందని వివరించారు. హైదరాబాద్లోని బీఆర్కే భవన్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 4 అంచెల భద్రత ఉంటుందని సీఈవో వికాస్రాజ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ ఏజెంట్ల వద్ద, సిబ్బంది వద్ద కూడా సెల్ఫోన్లు ఉండవని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు, బారికేడ్లు, పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 2.17 లక్షల పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయని సీఈవో వికాస్రాజ్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యల్పంగా 13 రౌండ్ల లెక్కింపు ఉంటుందని సీఈవో వికాస్ రాజ్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10 వేల మంది సిబ్బంది పాల్గొంటారన్నారు. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ర్యాండమ్గా కేటాయిస్తామని అన్నారు. లెక్కింపు రోజు ఉదయం 5 గంటలకు మరోసారి ర్యాండమ్గా సిబ్బందిని కేటాయిస్తామని సీఈవో వికాస్రాజ్ అన్నారు. 2400కు పైగా మైక్రో అబ్జర్వర్లు ఉంటారని సీఈవో వికాస్రాజ్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో హోరా హోరీ

ఆయా సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్ ఫలితాల వివరాలు..

**ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 4-6 |
| బీజేపీ | 11-12 |
| బీఆర్ఎస్ | 01 |
| ఎంఐఎం | 01 |

**న్యూస్-18 ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 5-8 |
| బీజేపీ | 7-10 |
| బీఆర్ఎస్ | 2-5 |
| ఎంఐఎం | 01 |

**పొలిటికల్ ల్యాబొరేటరీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 06 (o/-1) |
| బీజేపీ | 09 (o/-1) |
| బీఆర్ఎస్ | 01 (o/-1) |
| ఎంఐఎం | 01 |

**ఇండియా టీవీ- సీఎన్ఎక్స్ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 6-8 |
| బీజేపీ | 8-10 |
| బీఆర్ఎస్ | 0-1 |
| ఎంఐఎం | 01 |

**జన్‌కీ బాత్ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 4-7 |
| బీజేపీ | 9-12 |
| బీఆర్ఎస్ | 0-1 |
| ఎంఐఎం | 01 |

**ఆరా మస్తాన్ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 7-8 |
| బీజేపీ | 8-9 |
| బీఆర్ఎస్ | 0 |
| ఎంఐఎం | 01 |

**టీవీ-9 ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 08 (o) |
| బీజేపీ | 07 (o) |
| బీఆర్ఎస్ | 01 (-) |
| ఎంఐఎం | 01 |

**పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 7-9 |
| బీజేపీ | 6-8 |
| బీఆర్ఎస్ | 0-1 |
| ఎంఐఎం | 01 |

**చాణక్య-ఎక్స్ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు**

| పార్టీ | సీట్లు |
|---|---|
| కాంగ్రెస్ | 9-11 |
| బీజేపీ | 4-6 |
| బీఆర్ఎస్ | 0-1 |
| ఎంఐఎం | 01 |

# ముగిసిన సార్వత్రిక సమరం

- ప్రశాంతంగా ఏడో దశ పోలింగ్ పూర్తి
- 44 సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో చివరిదైన ఏడో విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. దీంతో 44 రోజులపాటు సుదీర్ఘంగా సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. చివరి విడత పోలింగ్‌లో ఏడు రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతం పరిధిలోని 57నియోజకవర్గాల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని 13 లోక్‌సభ స్థానాలతో పాటు ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరిగింది. హిమాచల్ ప్రదేశ్‌లో 4 లోక్‌సభ స్థానాలతో పాటు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉపఎన్నిక జరిగింది. పంజాబ్ 13, బంగాల్ 9, బిహార్ 8, ఝార?ండ్ 3 లోక్‌సభ స్థానాలకు, ఒడిశాలోని 6 లోక్‌సభ, 42అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. ప్రధాని మోదీ, అనురాగ్ ఠాకూర్, కంగనా రనౌత్ సహా పలువురు ప్రముఖులు పోటీచేస్తున్న నియోజకవర్గాల్లోనూ ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు.ఏడో విడత పోలింగ్‌లో పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. భక్తియార్‌పూర్‌లో బిహార్ సీఎం నీతీశ్ కుమార్, హమిర్‌పుర్‌లో హిమాచల్ సీఎం సుఖ్విందర్ సింగ్, సంగ్రూర్‌లో పంజాబ్ సీఎం భగవంత్‌మాన్, బిలాస్‌పూర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా ఓటు వేశారు. మండిలో కంగనారనౌత్, హమీర్‌పూర్‌లో కేంద్రమంత్రి అనురాగ్ ఠాగూర్, గోరఖ్‌పూర్‌లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, నటుడు రవికిషన్ ఓటు వేశారు. అమృత్‌సర్‌లో బీజేపీ నేత తరణ్‌జిత్ సింగ్, లఖ్‌నవూలో ఆప్‌నేత రాఘవ్ చద్దా, జలంధర్‌లో క్రికెటర్ హర్భజన్ సింగ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆర్జేడీ చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. తేజస్వి యాదవ్ పట్నాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వీల్‌ఛైర్‌లో వెళ్లి ఓటు వేశారు. ఆయన కాలికి గాయమైనట్లు కనిపిస్తోంది. టీఎంసీ ఎంపీ, నటీ నుస్రత్ జహాన్ కోల్‌కతాలో ఓటు వేశారు. పంజాబ్‌లోని మొహాలీ పోలింగ్ కేంద్రం వద్ద కొందరు యువతులు గిద్దా నృత్యాన్ని ప్రదర్శిస్తూ ఓటుప్రాముఖ్యతను వివరించారు. అందరూ ఓటు వేయాలని నృత్యం ద్వారా అభ్యర్థించారు.

ఏడో విడతలోనూ బంగాల్‌లో పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం ఆరున్నర సమయంలో 24 పరగణా జిల్లాలోని ఓ పోలింగ్‌బూత్‌లో మూక దాడి జరిగింది. కుల్తాలీ గ్రామంలో రిజర్వులో ఉంచిన ఈవీఎంలు, 2వీవీపాట్లు, సెక్టార్ ఆఫీసర్ పత్రాలను ఎత్తుకెళ్లి సమీపంలోని ఓ చెరువులో పడేశారు. పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో స్థానికులకు, పోలింగ్ ఏజెంట్లకు మధ్య వివాదం చెలరేగింది. దీంతో ఆగ్రహించిన స్థానికులు బలవంతంగా పోలింగ్ స్టేషన్‌లోకి ప్రవేశించి ఈవీఎంను బయటకు తీసుకెళ్లి చెరువులో పడేశారు. ఆ పోలింగ్ కేంద్రంలో అదనపు ఈవీఎంలు తరలించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సెక్టార్ ఆఫీసర్ పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మేరిగంజ్‌లోని 2 పోలింగ్ కేంద్రాల వద్ద బీజేపీ, టీఎంసీ కార్యకర్తలు పరస్పరం దాడి చేసుకోగా పలువురికి గాయాలయ్యాయి. జాదవ్‌పూర్‌లో ఐఎస్ఎఫ్, సీపీఎం మద్దతుదారుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగి ఐఎస్ఎఫ్ కార్యకర్తలు గాయపడ్డారు. ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం బాంబులు విసురుకున్నారని పోలీసులు తెలిపారు. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. భంగర్‌తో పాటు దక్షిణ 24 పరగణా జిల్లాలోని ఇత్‌ఖొలాలో రాళ్లదాడులు జరిగాయి. సందేశ్‌ఖాలీలో అత్యాచార నిందితుడు టీఎంసీ నేత షేక్‌షాజహాన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు జరిగాయి. మహిళలు వెదురు కర్రలు, రాళ్లతో రోడ్లపైకి వచ్చి నిరసించారు. జయనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఇరువర్గాలు గుంపులుగా చేరి ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు.

**పోలింగ్ శాతాలు :** సార్వత్రిక ఎన్నికల తొలి ఆరు దశల్లో వరుసగా 66.14 శాతం, 66.71 శాతం, 65.68 శాతం, 69.16 శాతం, 62.2 శాతం, 63.36 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, జూన్ 2న సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. జూన్ 4న లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## ముస్లిం పాలకుల... ఆనవాళ్లు తొలగించాలి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ముస్లిం పాలకుల ఆనవాళ్లను లేకుండా చేస్తామని, తొలగించడంపై పూర్తిస్థాయిలో ఆలోచన చేస్తామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాచరికపు ఆనవాళ్లు లేకుండా చేస్తున్నామని చెప్పి రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ తోరణాన్ని తొలగిస్తున్నారని, ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే ముస్లిం పాలకుల ఆనవాళ్లు మొత్తం తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త చిహ్నాన్ని బయటకు లీక్ ఇచ్చి విమర్శలు రావడంతో పునరాలోచనలో పడినట్లు తమకు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే రాచరికపు ఆనవాళ్లను తొలగించాలనుకున్న ప్రభుత్వం.. కొత్త లోగోలో తెలంగాణ ఉద్యమస్ఫూర్తి కనిపించేలా అమరుల స్థూపాన్ని ఏర్పాటుచేయడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అయితే ఇదే కాంగ్రెస్ 1970లో తొలిదశ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో దాదాపు 370 మందిని బలి తీసుకుందని, చిహ్నంలో అమరుల స్థూపాన్ని పెట్టడంలో అభ్యంతరమేం లేదన్నారు. చిహ్నం విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గి సమాధికి చిహ్నమైన చార్మినార్ ను తొలగించిందని ఆయన అన్నారు. రాచరికపు ఆనవాళ్లను తొలగిస్తున్నామని కాకతీయ తోరణాన్ని లోగో నుంచి తీసివేయాలని అనుకోవడం శోచనీయమని ఆయన మండిపడ్డారు. కాకతీయ తోరణం రాష్ట్ర చిహ్నంలో ఉండాల్సిందేనని ఏలేటి డిమాండ్ చేశారు. ముస్లిం దురాక్రమణదారులు హిందువులపై అరాచకాలు చేసి పాలన సాగించారని ధ్వజమెత్తారు. ఆ సమయంలో ఎదులాపురంగా ఉన్న పేరును ఆదిలాబాద్ గా.., లష్కర్ ను సికింద్రాబాద్ గా, ఎలగందులను కరీంనగర్ గా, పాలమూరును మహబూబ్ నగర్ గా, మానుకోటను మహబూబాబాద్ గా, ఇందూరును నిజామాబాద్ గా ముస్లిం పేర్లతో మార్చారని, వీటిలో రాచరికపు పోకడలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అన్నారు.

# అవతరణ వేడుకంటే... గౌరవం ఉందా?

**మొదటిపేజీ తరువాయి :** చిహ్నం విషయంలో కూడా అదే చేస్తాం. రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు భారాస, భాజపా నాయకులకు ఆహ్వానం పంపించాం. ఎవరినీ విస్మరించలేదు. గీతాలాపనలో వ్యక్తులకు ప్రాధాన్యత లేదు. అందరూ కలిసి పాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ గీతం కీలకపాత్ర పోషించింది. దాన్ని రాజకీయం చేయాలని మాకు లేదు. గీతాన్ని పాడించే బాధ్యత అందెశ్రీకి అప్పగించాం.. అంతటితో నా బాధ్యత తీరింది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవు.. అంతరాయాలు మాత్రమే ఉన్నాయి. వివిధ కారణాలతో ఈ అంతరాయాలు ఏర్పడుతున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో వెల్లడైంది. భారాసతో కుమ్మక్కైన కొందరు కావాలనే విద్యుత్తు సరఫరా ఆపుతున్నారు. ఇటీవల ఒక సంఘటన వెలుగులోకి వచ్చింది. విచారణ చేయించి చర్యలు తీసుకుంటాం. వేసవి కారణంగా ఇటీవల ఓ రోజు 298 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది. సామర్థ్యానికి మించి విద్యుత్ వాడకం ఉన్నప్పుడు.. లైన్‌లు ట్రిప్ అయ్యి అంతరాయం ఏర్పడుతుంది. సరఫరాలో ప్రభుత్వం వైఫల్యం చెందినట్లు చూపాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే అధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని చక్కబెడతాం.

రాష్ట్రంలో విత్తనాల కొరత లేదు. ప్రతి ఏడాది ఎంత అవసరమో.. దాని కంటే పది శాతం అధికంగా బఫర్ స్టాక్ ఉంచాం. కొన్ని బ్రాండ్లనే కావాలని నిజామాబాద్ జిల్లాలో రైతులు పట్టుబడుతున్నారు. అమరవీరులకు సంబంధించిన సమాచారం సేకరించేందుకు ఓ కమిటీని వేస్తున్నాం. ఉద్యమకారులు, అమరవీరులకు చెందిన ఎఫ్ఐఆర్‌లను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రతిపక్షాలు ఇచ్చే సలహాలు, సూచనలు ప్రజలకు ఉపయోగపడేలా ఉంటే స్వీకరిస్తాం. తెలుగు తల్లి విగ్రహాన్ని సచివాలయం వద్ద బయట కాకుండా కాంపౌండ్ లోపల పెడతాం. జూన్ 27 నాటికి పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి మూడేళ్లు పూర్తి అవుతుంది. ఆ తర్వాత కొత్త దళపతి కోసం ఏఐసీసీ కసరత్తు చేస్తుంది. ఉమ్మడి రాజధానిని పొడిగించబోము. పార్లమెంటు ఎన్నికలకు నా వంద రోజుల పాలననే కొలమానంగా తీసుకుంటున్నానని చెప్పా. అదే మాటకు కట్టుబడి ఉన్నా. ఫోన్ ట్యాంపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని భాజపా నేతలు డిమాండ్ చేస్తున్నారంటే తెలంగాణ పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే కదా? భాజపా, భారాస కలిసి లెక్కలు పంచుకోవడానికే సీబీఐ విచారణను కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అజెండా. కోడ్ ముగిశాక ఫోన్ ట్యాపింగ్ కేసుపై సమీక్ష చేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తా" అని సీఎం తెలిపారు.

# కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లక తప్పదు

- కాళేశ్వరం, ట్యాపింగ్ పై విచారణ చేపడితే అదే జరుగుద్ది
- రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నారు
- భారీ ఎత్తున డబ్బులు చేతులు మారాయి
- అందుకే సీబీఐ విచారణ కోరుతున్నాం
- కేసీఆర్, కేటీఆర్ ను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్ కు లేఖ రాయండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జైలుకు వెళ్లక తప్పదని, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ చేపడితే వారు జైలుకు వెళ్లక తప్పదని ఇదే జరుగుతుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే తాము సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి బహిరంగ లేఖ రాశారు. కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగకుండా అటకెక్కించే కుట్రలు జరుగుతున్నాయని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. ఈ రెండు అంశాలపై విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లక తప్పదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయని, భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కారకులు కేసీఆర్, కేటీఆర్ కు నోటీసులిచ్చి విచారణ చేస్తే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విశ్వసనీయత పెరిగేదని బండి లేఖలో పేర్కొన్నారు. ఆ పని చేయకపోవడంవల్లే సీబీఐ విచారణ కోరుతున్నట్లు సంజయ్ స్పష్టంచేశారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత తీవ్రమైన నేరమని, ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రసాదించిన హక్కులను కూడా ఫోన్ ట్యాపింగ్ తో కాలరాశారని ధ్వజమెత్తారు. భార్యాభర్తలు మాట్లాడుకునే అంశాలను కూడా ట్యాపింగ్ చేసి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారని విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ తో వ్యాపారులు, బిల్డర్లు, పారిశ్రామికవేత్తలుసహా పలువురు సెలబ్రిటీలను బెదిరించి డబ్బులు వసూలు చేయడంతోపాటు తమ అవసరాలను తీర్చుకున్నారని లేఖలో ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుంచి ప్రత్యేకంగా పరికరాలు తెప్పించారని, బీఆర్ఎస్ ఓడిపోయాక ఫోన్ ట్యాపింగ్ పరికరాల ధ్వంసం పేరుతో దేశ భద్రతకు, ఉగ్రవాదులకు సంబంధించిన కీలకమైన సమాచార డేటాను కూడా ధ్వంసం చేశారని సంజయ్ అనుమానం వ్యక్తంచేశారు. వ్యాపార సంస్థలు ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వకుండా ఫోన్ ట్యాపింగ్ ను వాడుకున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నా ఎందుకు స్వదేశానికి రప్పించలేకపోయారో సమాధానం చెప్పాలని సీఎంకు రాసిన లేఖలో సంజయ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలు నిగ్గు తేలాలంటే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు జోక్యం అనివార్యమని వివరించారు. సీబీఐ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని కోరారు. రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని సంజయ్ డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై సైబర్ దాడికి కారకుడైన మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ కు నోటీసులిచ్చి విచారణ జరిపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ హక్కులనే ఉల్లంఘించిన కేసీఆర్ ను, కేటీఆర్ లు ఎమ్మెల్యే పదవులకు అనర్హులని, తెలంగాణ శాసనసభా నాయకుడిగా ఉన్న సీఎం.. కేసీఆర్, కేటీఆర్ ను అనర్హులుగా ప్రకటించే విషయంపై స్పీకర్ కు లేఖ రాయాలని బండి సంజయ్ రేవంత్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు

- పల్లెల్లో బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు
- ఏరులై పారుతున్న మద్యం




**మరిపెడ, విశాలభారతి :** వైన్స్ షాపుల యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పాటయ్యి విచ్చలవిడిగా బెల్ట్ షాపుల దందా కొనసాగిస్తున్న పరిస్థితి మరిపెడ మండల కేంద్రంలో నెలకొన్నది.గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు సంఖ్యలో బెల్టుషాపుల ఏర్పాటుతో వైన్స్ షాపుల యజమానులు జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలోని వైన్ షాపుల టెండర్ దారులు సిండికేట్ గా ఏర్పాటయ్యి బెల్టుషాపుల దందాను కొనసాగిస్తూ మద్యం ప్రియుల జేబులను గుళ్ళ చేస్తున్నారని,వైన్ షాపులు మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి పొందినవి అయిదు వైన్సులు ఉండగా,మండల కేంద్రనికి దూరంగా ఉండే గ్రామాల్లోని మద్యం ప్రియులకు బెల్టుషాపులే గతవుతున్నాయనీ,దీనితో వారు బెల్టుషాపులను ఆశ్రయించడం వలన బ్రాండ్ ను బట్టి రూ.20 నుండి రూ.30,ఫుల్ బాటిల్ కు రూ.50 నుండి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.అధిక రేటుపై ప్రశ్నించిన ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఇదిలా ఉండగా బెల్ట్ షాపులవారికి వైన్ షాప్ యాజమానులు క్వార్టర్ కు రూ.10, ఫుల్ బాటిల్ కు రూ.40 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని,ధరలను ప్రశ్నించిన మద్యం ప్రియులపై ఆగ్రహం చూపిస్తూ ధరలు అదేవిధంగా అమ్ముతామని అంటున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.




# ఇండియా కూటమి నేతల సమావేశం

- కూటమికి 395 ప్లస్ స్థానాలు వస్తాయి.
- ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొనాలని నిర్ణయం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే





**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల సమరంలో గతంలో కంటే ఈసారి ఎక్కువ స్థానాలు వస్తాయని ఆశిస్తున్న ప్రతిపక్ష పార్టీలు ఓట్ల లెక్కింపు సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు దిల్లీలో సమావేశమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరుగుతున్న ఈ సమావేశానికి కాంగ్రెస్ , సీపీఎం, సీపీఐ, డీఎంకే, ఆప్ , ఆర్జేడీ, శివసేన-యూబీటీ, ఎన్సీపీ-శరద్ పవార్ వర్గానికి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ సహా సీనియర్ నేతలు హాజరయ్యారు. ఆప్ తరఫున దిల్లీ సీఎం కేజ్రీవాల్ , పంజాబ్ సీఎం భగవంత్ మాన్ , సంజయ్ సింగ్ , రాఘవ్ చద్దా భేటీలో పాల్గొన్నారు. శరద్ పవార్, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, అనిల్ దేశాయ్, సీతారాం ఏచూరి, చంపయి సోరెన్, కల్పనా సోరెన్, టిఆర్ బాలు, ఫరూక్ అబ్దుల్లా, డి రాజా, ముఖేశ్ ఈ కీలక భేటీకి హాజరై చర్చలు జరిపారు. భేటీ ముగిసిన తర్వాత ఇండియా కూటమి నేతలు విజయసంకేతం చూపారు.

**ఎగ్జిట్పోల్స్ చర్చల్లో పాల్గొంటాం :** ఎగ్జిట్పోల్స్ జరిగే చర్చల్లో పాల్గొనకూడదన్న తమ నిర్ణయం మార్చుకున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. 'ప్రజల్లో సందేహాలు ఉండకూడదని, కొందరు అసత్యాలు ప్రచారం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నందున ప్రజలకు వాస్తవాలు చెప్పాలనుకుంటున్నాం. ఇండియా కూటమికి తక్కువలో తక్కువ 295 ప్లస్ స్థానాలు వస్తాయి. అంతకంటే ఎక్కువే తప్ప తక్కువ మాత్రం రావు. లెక్కలు వేసుకొని ఈ నిర్ణయానికి వచ్చాం. మా నేతలను సంప్రదించిన తర్వాతనే ఈ లెక్కలు వచ్చాయి' అని ఖర్గే పేర్కొన్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొంటారని ఆ పార్టీ మీడియా విభాగం ఛైర్పర్సన్ పవన్ ఖేడా ట్వీట్ చేశారు. ఎగ్జిట్ పోల్స్‌లో జరిగే చర్చల్లో పాల్గొనలా వద్దా అనే అంశంపై చర్చకు వచ్చిందని, ఈ చర్చల్లో పాల్గొని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేయాలని నిర్ణయించామని ఖేడా తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌లో పాల్గొనడానికి అనుకూల, వ్యతిరేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, ఏకాభిప్రాయంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.

**మమతా, ముఫ్తీ దూరం :** టీఎంసీ, పీడీపీ ఈ సమావేశానికి దూరంగా ఉన్నాయి. బంగాల్లో ఎన్నికలు ఉన్నందున తాము సమావేశానికి హాజరు కాలేమనీ టీఎంసీ అధినేత్రి, బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే వెల్లడించారు. వ్యక్తిగత కారణాల వల్ల పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కూడా సమావేశానికి హాజరు కాలేనని చెప్పారు. మా అమ్మ కంటికి శస్త్రచికిత్స చేయించుకున్నందున తాను సమావేశానికి హాజరుకాలేకపోయానని మెహబూబా ముఫ్తీ తెలిపారు.









# టౌన్ షిప్పులే .. ఆధునిక నగరాలు

▸ సిటీ శివారుల్లో నిర్మాణానికి హెచ్ఎండీఏ ప్రతిపాదనలు ▸ రవాణా, మౌలిక వసతుల ఆధారంగా టౌన్ షిప్ ఏర్పాటు ▸ ఓఆర్ఆర్ వెంబడి టౌన్ షిప్పులకు ప్రణాళికలు

▸ శాటిలైట్ టౌన్ షిప్ పాలసీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం

**విశాలభారతి, హైదరాబాద్:**

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రియాలిటీ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. సిటీ పరిధి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నట్లుగానే శివారుల్లో వందల సంఖ్యలో భారీ నిర్మాణాలు, గేటెడ్ కమ్యూనిటీలు, విల్లా ప్రాజెక్టులతో గ్రామాలన్నీ మోడ్రన్ కాలనీలు అందుబాటులోకి వస్తున్నాయి. అయితే అవన్నీ సామాన్యుడికి గుదిబండ లాంటి రియల్ ప్రాజెక్టులే. కానీ సామాన్యుడికి అందుబాటులో ఉండేలా ఉన్న చోటనే నివాస, ఆఫీసు సౌలతులను అందించేలా ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ప్రాజెక్టులపై ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగం ఆసక్తి చూపుతోంది. శాటిలైట్ టౌన్ షిప్ పాలసీకి కాంగ్రెసు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రాజెక్టుల ఆశలు మళ్ళీ చిగురించాయి. దీంతో ఇన్నాళ్లు అల్మరాలకు పరిమితమైన హెచ్ఎండీఏ ప్రతిపాదిత ప్రాజెక్టుల్లోని శాటిలైట్ టౌన్ షిప్ ప్రణాళికలకు పదును పెట్టే యోచనలో అధికారులు ఉన్నారు.

ఓఆర్ఆర్ దాటి సిటీ విస్తరిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ సిటీలో నిండిపోయిన అపార్టుమెంట్లు, ఆఫీసులతోపాటు పెరిగిన అద్దెలు, నిర్వహణ ఖర్చులతో సిటీ శివారులకు డిమాండ్ వస్తున్నది. దీంతో సిటీ జనాలు ప్రశాంత వాతావరణంలో ఉంటూనే నివాస ప్రాంతాలకు ఆఫీసులను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో రూపొందించినదే శాటిలైట్ టౌన్ షిప్ పాలసీ. ఉన్న చోటనే ఆఫీసులు, రెసిడెన్షియల్ నిర్మాణాలు చేయడమే ఈ ప్రాజెక్టు కాన్సెప్ట్. ఒకప్పుడు పుణే, గుర్గావ్ లాంటి ప్రాంతాల్లో కనిపించే ఈ తరహా శాటిలైట్ టౌన్ షిప్పులను హెచ్ఎండీఏ కూడా ప్రతిపాదించి, కానీ ఆచరణలోకి తీసుకురాలేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత పెట్టుబడుల అవకాశాలను పెంచేలా ఈ ప్రాజెక్టుపై భారీ ప్రచారమే చేసింది. కానీ కాలగమనంలో ప్రాజెక్టు కార్యరూపంలోకి తీసుకురాలేదు. అయితే కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం శివారు ప్రాంతాలకు అభివృద్ధిని విస్తరించాలని భావిస్తుంది. ఈ క్రమంలో నగరానికి నలువైపులా పారిశ్రామిక వాడలు, ఇండస్ట్రీ క్లస్టర్లను ఏర్పాటు చేసే యోచనలో ఉండగా... అందుకు తగినట్లుగా రెసిడెన్సియల్ వసతులను కూడా అందుబాటులోకి తీసుకురానుంది.

## శివారు ప్రాంతాల్లోనే టౌన్ షిప్పులు...


సిటీ శివారుల్లో పుష్కళమైన ల్యాండ్ బ్యాంక్ తో టౌన్ షిప్ ప్రతిపాదనలను రూపొందించారు. ఒకేసారి 100%-%150 ఎకరాల విస్తీర్ణంలో ఇండ్లు, ఆఫీసులు, కాలేజీలు, స్కూళ్లు, షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్సులు, గేమింగ్ జోన్లతోపాటు, హోటల్స్ రెస్టారెంట్లు, పార్కులు, రీక్రియేషన్ జోన్లు అన్ని ఒకే దగ్గరగా నిర్మించి 50%-%60వేల మందికి నివాస యోగ్యంగా తీర్చిదిద్దేలా టౌన్ షిప్పులకు ప్లాన్ చేశారు. దీనికి భారీ ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లోనూ నిర్మించేలా ప్రణాళికలు ఉన్నాయి. కానీ ఈ ప్రాజెక్టు కార్యరూపంలోకి రాలేదు. అయితే సిటీలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ డిమాండ్ తో ప్రైవేటు బిల్డర్లు, నిర్మాణ సంస్థల ఒత్తిడితోనే ఈ ప్రాజెక్టులో కదలిక లేదని తెలిసింది. సిటీ శివారుల్లో ఉన్న రియల్ ఎస్టేట్ డిమాండ్ దృష్ట్యా బడా భవంతులను నిర్మించేందుకు ప్రాధాన్యతనిచ్చారు. దీంతో శివారులో టౌన్ షిప్ ప్రాజెక్టులకు ఆశించినంత స్పందన రాలేదు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం శివారులోని గ్రామీణ ప్రాంతాలను సమ్మిళితం చేసి మున్సిపాలిటీలుగా, కార్పొరేషన్లుగా అభివృద్ధి చేయడంతో టౌన్ షిప్ ప్రాజెక్టుల అవసరం ఏర్పడలేదు. కానీ నగరానికి నలువైపులా ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తే దానికి అనుగుణంగా మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వమే అన్ని సౌలతులతో టౌన్ షిప్పులను నిర్మిస్తే, రియల్ వ్యాపారం కొత్త పుంతలు తొక్కనుందనీ, అదే సమయంలో మార్కెట్లో ధరలు అందుబాటులోకి రానుంది. దీనికి తోడు నిర్మాణ, నిర్వహణ వ్యయం భారీగా పెరుగుతున్న క్రమంలో సరసమైన ధరల్లో ఉండే గృహాలు మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంటుంది.



## రియల్ మోసాలకు చెక్...

వాస్తవానికి శాటిలైట్ టౌన్ షిప్పులతో రియల్ మోసాలకు చెక్ పడే అవకాశం ఉందని రియల్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా అక్రమ లే అవుట్లతో జరిగే వ్యాపారులను నియంత్రణలోకి వస్తాయి. రాకెట్ వేగంతో పెరుగుతున్న నిర్మాణ, భూముల ధరలను కొంత మేర అదుపులో ఉంటాయని, ప్రభుత్వమే అన్ని అనుమతులతో టౌన్ షిప్పులతో జనాలకు మెరుగైన వసతి సదుపాయాలు అందుతాయని సీనియర్ అధికారులు చెబుతున్నారు. అయితే గతంలో మాదిరి ప్రాజెక్టులన్నీ ప్రతిపాదనలకే పరిమితం చేయకుండా ఎలాంటి జాప్యం లేకుండా కార్యరూపంలోకి తీసుకువస్తే రియల్ ఎస్టేట్ రంగం మళ్ళీ పుంజుకునే అవకాశం ఉంటుంది. అయిదేళ్ల క్రితం ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్పుల నిర్మించే నిర్మాణ సంస్థలకు ప్రోత్సాహించేలా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. ముఖ్యంగా తెల్లాపూర్ టెక్నో సిటీ, మహేశ్వరం డిస్కవరీ సిటీ, కీసర ప్రాంతంలో మరో శాటిలైట్ టౌన్ షిప్పుల ప్రాజెక్టులు ప్రతిపాదనలు సిద్ధంగా ఉండటంతో మరోసారి వాటిని ఆచరణలో పెట్టేందుకు అవకాశం ఉంది. ఇక ప్రభుత్వ ప్రోత్సాహం కూడాఉండటంతో ఈ ప్రాజెక్టుల నిర్మానం సాధ్యమయ్యేలా ఉందని చెబుతున్నారు.







## అభివృద్ధి అక్కడే...

ప్రస్తుత ఔటర్ రింగ్ రోడ్డు, ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య ఐటీ, డెయిరీ, టెక్స్టైల్ మరియు ఇతర పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లుగా సీఐఐ సమావేశంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రస్తావించారు. ట్రిపులార్ నిర్మాణ పనులు ప్రారంభమైతే దాంతోపాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. తెలంగాణ భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. నీరు, మానవ వనరులు పుష్కలంగా ఉన్న హైదరాబాద్‌ను లక్ష్యం చేసుకొని అభివృద్ధి ప్రణాలికలు రూపొందిస్తామన్నారు. ఓఆర్ఆర్, ట్రిపులార్ మధ్య శాటిలైట్ టౌన్‌షిప్‌లను నిర్మించాలని కూడా ప్రభుత్వం యోచిస్తోందన్నారు.అలాగే ఇంటి స్థలాలు, ఇళ్లు అందరికీ సరసమైన ధరలకు అందుబాటులో ఉండాలంటే శాటిలైట్ టౌన్‌షిప్‌లను నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆయన చెప్పారు. ఆసియాలోనే అతిపెద్ద టౌన్‌షిప్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీని 30 ఏళ్ల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని విక్రమార్క గుర్తు చేశారు. ఇప్పటికీ అవుటర్ వెంబడి నిర్మాణరంగం అనూహ్య రీతిలో పెరిగింది. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నగరానికి నలు వైపున రవాణా సదుపాయాలను విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తుంది. ఇందులో భాగంగా హయత్ నగర్ వరకు మెట్రో, శామీర్పేట వరకు ఎలివేటెడ్ కారిడార్, ఎల్బీనగర్ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకునేలా మెట్రో ప్రాజెక్టులను రూపొందిస్తుంది. కొత్తగా అనుకుంటున్నా శాటిలైట్ టౌన్షిప్ లను కలిపేలా రవాణా ప్రణాళికలను రూపొందించుకుంటే సరిపోతుంది. ఇక నగరానికి మణిహారం లాంటి ఓఆర్ఆర్ వెంబడి రింగ్ మెయిన్ ప్రాజెక్టు ద్వారా నీటి వసతుల కల్పన నిర్మాణ దశలో ఉంది. దీంతో నగరాభివృద్ధికి ప్రధానమైన తాగునీరు, రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తే శాటిలైట్ టౌన్షిప్ లకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరునట్లే అవుతుంది.



# వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి కళ్యాణం

- వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి కళ్యాణం
- పెద్ద ఎత్తున హాజరైన వేలాది మంది భక్తులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ కొత్త వినీత రెడ్డి
- సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి
- భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు




**చిగురుమామిడి,విశాల భారతి :** కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సువర్చల సహిత శ్రీ ఆంజనేయ స్వామి కళ్యాణమును శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హుమేష్ స్వామిజీ ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన వేలాది మంది భక్తుల మధ్య శ్రీ ఆంజనేయ స్వామి కళ్యాణమను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలకు ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గొడ్డు గోదా సల్లగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్ళు త్రాగునీరు,మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 108మంది దంపతులతో ప్రత్యేక హెూమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిపై ఆరోపణలు నిరాధారం

- ఆయన నిస్వార్థపరుడు
- పీఆర్టీయూ తెలంగాణ సంఘం నేతల వెల్లడి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంపై పలువురు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, ఆయన నిస్వార్థంగా పనిచేస్తున్నారని పీఆర్టీయూ తెలంగాణ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్రస్థాయి అధికారి వరకు ఎవరికీ ఎలాంటి సమస్య ఉన్నా, వారి సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే తగిన న్యాయం చేయాలని చూస్తారని వారు పేర్కొన్నారు. గతంలో చిన్న స్థాయి ఉద్యోగి ముఖ్య కార్యదర్శి స్థాయి అధికారిని కలిసి సమస్యలు విన్నవించుకున్న దాఖలాలు లేవని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, వ్యవస్థను బలోపేతం కాకుండా కుట్రలు చేయొద్దని వారు సూచించారు. ఎస్సీఈఆర్టీని ఆయన ప్రక్షాళన చేశారని, అందులో కొందరు తమ ఆధిపత్యం కోల్పోతున్నామనే అక్కసుతో ఆయనపై ఇలాంటి కుట్రలు చేస్తున్నారని వారు వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను వేగవంతంగా చేయిస్తున్నారనే విషయాన్ని గమనించాలని వారు కోరారు. ఎలక్షన్ కోడ్ అయిపోగానే విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు ఆయన చర్యలు తీసుకుంటారని వివరించారు.

## కొండగట్టుకు తరలిన మాలధారులు



**భీమదేవరపల్లి విశాల భారతి :** మండల కేంద్రంలోని పాత శివాలయం ఆలయంలో హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములు శనివారం ఆలయంలో ఇడుముడి ధరించి కొండగట్టకు బయలుదేరారు. ఆర్చకులు జనాకిపురం రవి శర్మ.. 41 రోజులు, 21 రోజులు పూర్తి చేసుకున్న హనుమాన్ స్వాములకు ఇరుముడి కట్టి వారి తలలపై ఉంచారు. ఆలయ ప్రాంగణం హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. వీరి కుటుంబ సభ్యులు స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. క్షేమంగా వెళ్లి రావాలని శ్రీ విశ్వేశ్వర సహిత అయ్యప్ప ఆలయ కమిటీ,ప్రజలు అంజన్నను కోరారు.



## కోట మైసమ్మ దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

- ఐక్యతకు నిదర్శనం గ్రామదేవతల పండుగలు..
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి విశాల భారతి:** కోట మైసమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. అలాగే గ్రామాలలో జరుపుకునే గ్రామ దేవతల పండుగలు గ్రామంలోని ప్రజలందరికీ ఐక్యతను చాటుతాయని, కలిసికట్టుగా అందరూ నిర్వహించుకునే పండుగలు గ్రామ ప్రజల ఐక్యతను చాటుతాయని ఆయన అన్నారు. శనివారం ఖిల్లా ఘనపురం మండలం మామిడిమడ గ్రామంలో నిర్వహించిన కోట మైసమ్మ దేవాలయ ఉత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మైసమ్మకు మహిళలు బోనాలు సమర్పించే కార్యక్రమంలో పాల్గొని బోనాలెత్తిన మహిళలతో పాటు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలోని మైసమ్మకు ఆయన కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాన్ని సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ .. గ్రామస్తులందరూ ఐక్యంగా ఉండాలని ఐక్యమత్యంతోనే ఎటువంటి అభివృద్ధి పనులైన చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకట్రావు, సాయి, చరణ్ రెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఏఐటిఎఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం



**బయ్యారం విశాలభారతి:** ఆదివాసి ప్రాంతంలోని అడవిని శ్రమశక్తిని, సహజ వనరులను ప్రభుత్వాలు బహుళజాతి కంపెనీలకు దోచి పెడుతున్నాయని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, జాతీయ కమిటీ సభ్యులు సువర్ణపాక నాగేశ్వరరావు లు అన్నారు. జూన్ 9న కొత్తగూడెంలో జరిగే ఆల్ ఇండియా ఆదివాసి ట్రైబల్ ఫోరం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ బయ్యారం మండలం ఇసుక మెది గ్రామంలో పొడుగు వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ.. అనాది నుండి ఆదివాసీలు నేటివరకు భారతదేశంలో అణిచివేత, పీడనలకు గురై ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిని అడవిలోని సంపాదనంతా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఫాసిస్ట్ మతోన్మాద మోడీ ప్రభుత్వం నూతన అడవి సంరక్షణ నియమాలను తీసుకు వచ్చిందని అన్నారు. అడవి నుంచి ఆదివాసులను వెలగొట్టే కుట్ర ఈ పాలక ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. వీటిని వ్యతిరేకించిన ఆదివాసీ మహిళల పై మానభంగాలు, హత్యలు, చిత్రహింసలకు గురి చేస్తున్నారని, పసి పిల్లలు, వృద్దులను చూడకుండా ఆదివాసి గుడాలపై బాంబుదాడులతో అనేక ఆకృత్యాలకు ప్రభుత్వాలు ఒడిగడుతున్నాయని ఆవేదన చెందారు. ఇటువంటి తరుణంలో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఆదివాసీలు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించడానికి పోరాటాలు తప్ప మరో మార్గం లేదని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలను సంఘటితం చేసేందుకు జూన్ 9న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పెనక భరత్, పొడుగు యర్రయ్య దొర, సనప పరమయ్య పటేల్, సూర్నపాక కృష్ణ దొర, మోకాళ్ళ నర్సయ్య పటేల్, పూనెం పాపారావు, గ్రామపెద్ద సూర్నపాక స్వామి తదితర ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు



**నడిగూడెం, విశాలభారతి:** నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరిమైన సీరియల్ తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి వేమూరి సతీష్ కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో టాస్క్ ఫోర్స్ టీం తో కలిసి విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాల కృత్రిమ కొరత సృష్టించొద్దని జిల్లాకు సరిపోయే విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస, యాదగిరి లక్ష్మీ నరసింహా, శ్రీరామ ఏజెన్సీస్ విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డు విత్తనాల నిల్వను, రికార్డులను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలి విత్తనాలు విక్రయించేటప్పుడు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలి విత్తనాల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా వ్రాయాలి రోజువారి రైతులకు విక్రయించే వివరాలు ప్రత్యేక రిజిస్టర్లు నమోదు చేయాలని డీలర్లకు పలు సూచనలు చేసారు. మండలంలోని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు వివిధ విత్తన దుకాణాల్లో విత్తనాలు సరఫరా చేసే మార్గాలపై ప్రత్యేక నిగా ఉంచి కల్తీ విత్తనాలు సరఫరా కాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎస్ఐ అజయ్ కుమార్, వ్యవసాయ అధికారి రాజగోపాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శోబాయమానంగా హనుమాన్ జయంతి



**చిట్యాల, విశాలభారతి :** వెలిమినేడు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు కలశ పూజ లో నల్గొండ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయం జాతీయ రహదారి పక్కనే ఉండడంతో భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాయకునికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

- నకిరేకల్ పట్టణంలో ఘనంగా 47వ జన్మదిన వేడుక
- భారీ స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు



**నకిరేకల్, విశాలభారతి :** ఎమ్మెల్యే వేముల వీరేశం 47 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ ఆలయంలో అమ్మవారి దర్శించుకుని, శ్రీ అంజనేయస్వామి, శివాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అభిమానులు నడుమ భారీ ర్యాలీతో, కోలాటాలు, ఆటపాటలతో, అభిమానులు కేరింతల నడుమ కోలాహలంగా, మెయిన్ రోడ్డు నందు గజమాలతో సత్కారం పొంది పన్నాలగూడెం వరకు బారీ ర్యాలి నిర్వహించి జన్మదిన వేడుక సభకు హాజరై ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్న,సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి ల ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నది నాది ఒక్కటే రోజు పుట్టిన రోజు కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అత్యధిక మెజార్టీతో గెలిపించారు అందుకు ధన్యవాదాలు తెలుపుతున్న నిత్యం నేను సేవకుడిగా ఉంటానని నేను రాజకీయాల్లోకి పేద ప్రజలకి న్యాయం చేయడం కోసమే వచ్చానని రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది రేపు జిల్లాలో ఉన్న రెండు పార్లమెంట్ సీట్లు మనమే గెలుస్తున్నాం. నిత్యం మన పార్టీ పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారు.వాటిని తిప్పికొట్టాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి.గడిచిన ఐదు సంవత్సరాల్లో కుల్చివేతలు తప్ప ఏమి జరగలేదు. నా జన్మదినం సందర్భంగా నేను నిర్ణయం తీసుకున్న ప్రతి మండల ఆఫీసులో కంప్లయింట్ బాక్స్ ను ఏర్పాటు చేస్తా, ప్రతి నెలకు దాని ఓపన్ చేసి పరిష్కారం చూపిస్తా.నియోజకవర్గ ప్రజలకు ప్రమాద భీమా పథకం తెస్తా ఏదైన ప్రమాదం జరిగితే ఆకుటుంబానికీ 10 లక్షలు రూపాయల ప్రమాద భీమా వచ్చేలా త్వరలో పథకం ప్రారంభిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు దైద రవిందర్, టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై మహిళ మృతి



**భీమదేవరపల్లి విశాల భారతి :** పాము కాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని వంగర గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. వంగర గ్రామానికి చెందిన బునత్రి లక్ష్మీ (40) ఇంట్లో ఉబ్బరిస్తుందని గురువారం రోజు రాత్రి తన నివాసపు ఇంటి ముందు గచ్చు పైన కుటుంబంతో సహా నిద్రపోగా.. రాత్రి రెండు గంటల సమయంలో ఎడమ చెవి భాగంలో ఏదో కుట్టిందని అరవగా చుట్టుపక్కల వాళ్ళు కూడా అక్కడికి చేరుకున్నారు. ఏంటి అని చూడగా నాగు పాము కనిపించింది. కొంత సమయానికి ఆమె స్పృహ కోల్పోవడంతో పాము కుట్టిదని గమనించి హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం ఎంజిఎం కి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి కొడుకు కూతురు ఉన్నారు. తన భర్త బునత్రి వెంకటస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విశాలభారతి

GENERAL NEWS

Vishalabharathi Telugu Daily

www.ishalabharathi.comy

epaper: vishalabharathi.comy

జనరల్ న్యూస్

6

ఆదివారం

2,06,2024

హైదరాబాద్



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

▸▸ రామారావు నాయక్

**చిట్యాల, విశాలభారతి :** పట్టణంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ విత్తనాల షాపుల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నకరేకల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు నాయక్ విచ్చేసి మాట్లాడుతూ వానాకాలంకి కావలసిన పతి విత్తనాలను వరి విత్తనాలను డీలర్ లకి సప్లై చేయడం జరిగిందని తెలిపారు. డీలరు విత్తన ప్యాకెట్ యొక్క రికార్డును రిజిస్టర్లో రాసి పెట్టాలని రైతుకు అమ్మిన విత్తన ప్యాకెట్ ల రికార్డు సపరేటు మెయింటైన్ చేయాలని తెలిపారు. రైతులకు న్యాన్యమైన విత్తనాలను అందించడమే వ్యవసాయ శాఖ లక్ష్యమని నాణ్యమైన విత్తనాలను మాత్రమే షాప్ లలో నిల్వ చేయాలని అనుమానాస్పదంగా ఉన్న విత్తనాలను డీలర్లు కొనడం గాని రైతులకు అమ్మడం గాని చట్టప్రకారం నేరమని కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. ప్రతి రైతుకు విత్తనాలు అమ్మినప్పుడు విధిగా బిల్లును ఇవ్వాలని ఎం.ఆర్.పి ధరలకి మించి అమ్మితే లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఓ గిరిబాబు, ఎస్.ఐ లింగయ్య, ఏఈఓ వీణా కుమారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చిట్యాల, విశాలభారతి :** హనుమాన్ జయంతి వేడుకలను హైందవ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము హనుమాన్ శోభాయాత్ర చిట్యాల పురవీధులలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెరటుపల్లి హనుమంతు,తోకల నరేందర్ రెడ్డి, ఏనుగు ప్రమోద్ రెడ్డి మమత, కూరెళ్ల శ్రీను, రేముడాల లింగస్వామి, వనమా వెంకటేశ్వర్లు, రంగ వెంకన్న, సిలివేరు శేఖర్ కుక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**చిట్యాల, విశాలభారతి:** నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా పెద్దకాపర్తి గ్రామంలో నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కాటం గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంబించారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు 50మంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, నాయకులు కందిమల్ల శశిపాల్ రెడ్డి, కాటం వెంకటేశం, ఆవుల యాదయ్య, అద్దెల లింగారెడ్డి అద్దెల నర్సిరెడ్డి, వడ్డేపల్లి లక్ష్మయ్య, దేశబోయిన మల్లమ్మ, అంతటి నరసింహ పారిజాత, నీలకంఠ లింగస్వామి, నూతి వెంకటేశం తెల్సూరి సైదులు రాసవల్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

చౌటుప్పల్, విశాలభారతి: పట్టణం కేంద్రంలోని హనుమాన్ నగర్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈరోజు ఉదయం పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది.



తధానంతర భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు భీమిడి మోహన్ రెడ్డి గ, పిఎసిఎస్ చైర్మన్ శ్రీ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ కంశెట్టి శైలజ భాస్కర్ మరియు పోలోజి శ్రీధర్ బాబు, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుర్రం వెంకటేశం, నాంపల్లి అంజయ్య, నాను నాయక్, శంకర్ నాయక్, కాసోజు యాదయ్య చారి, కాసోజు లింగాచారి, సప్పిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం

▸▸ కార్యాలయాల్లో ఎట్టి పరిస్థితుల్లో వాడొద్దు

▸▸ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి :** ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లా కోశాధికారి కార్యాలయం, డి.పి.ఆర్.ఓ కార్యాలయం, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టిక్ ని వాడొద్దని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందని సూచించారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, వసతి గృహాలు అలాగే అన్ని మున్సిపాలిటీలలో ప్లాస్టిక్ బాటిల్స్, సంచులు, అలాగే ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో కూడా వినియోగంలో రాకూడదని సూచించారు. అదేవిదంగా ప్లాస్టిక్ నివారణకు ఆయా శాఖల అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆయా శాఖల అధికారులు



కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర ప్లాస్టిక్ వస్తువులు వినియోగంలోకి రాకుండా పర్యవేక్షణ చేయాలని ప్రతి కార్యాలయంలో ఆచరిద్దాం. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.టి.ఓ శ్రీనివాస్ రావు, డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్, డి డబ్ల్యూవో వెంకటరమణ, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో నాటుసారా లేకుండా చేయాలి

▸▸ పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమిష్టిగా పని చేయాలి

▸▸ రాహుల్ హెగ్డే ఐపిఎస్



**సూర్యాపేట, విశాలభారతి :** జిల్లాలో నాటుసారా తయారు చేసే వారిపై నిఘా ఉంచి జిల్లాలో నాటుసారా లేకుండా పోలీస్ , ఎక్సైజ్ శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ లతో కలిసి పోలీసు, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయం నందు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ నాటుసారా వల్ల చాలా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయని, చాలా కుటుంబాలు చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయని అన్నారు. నాటుసారా మూలాలను తొలగించి, పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో నాటుసారా ను పూర్తిగా నిర్మూలించడం కోసం అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సారాయి తయారు చేసే గ్రామాలు, తండాలు, వ్యక్తులను గుర్తించాలని , హాట్ స్పాట్స్ ను గుర్తించాలి అన్నారు. ఈ సమావేశం నందు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్, డీఎస్పీ లు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజల కోసం పనిచేసే నాయకుడు పటేల్ రమేష్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ,గట్టు శ్రీనివాస్, వెలుగు వెంకన్న అన్నారు . శనివారం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ ను పటేల్ రమేష్ రెడ్డి తండ్రి డాక్టర్ పటేల్ నరసింహారెడ్డితో కలిసి కట్ చేసి మాట్లాడారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల కోసం ప్రజల తరఫున పటేల్ రమేష్ రెడ్డి నిలబడ్డాడని గుర్తు చేశారు. ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్తానాన్ని మొదలుపెట్టి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకునేలా నిస్వార్థంతో పటేల్ రమేష్ రెడ్డి పనిచేశాడని తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తరఫున మరెన్నో పదవులు అనుభవించాలని ఆకాంక్షించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.



అదేవిధంగా ఆలేటి ఆటం వరల్డ్ లో అనాధలకు అన్నదానం నిర్వహించడంతో పాటు కొత్త బస్టాండ్ ప్లైఓవర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, భైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, నాయకులు ఫరూక్, రమేష్ నాయుడు, గాయం కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు

**మేడిపల్లి,విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో



పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని అమర వీరుల స్తూపం వద్ద స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాలి అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....నీళ్లు, నిధులు, నియామకాలు.. ఈ నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేసింది. కోట్లాది మందిని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగింది. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాలవారు పాల్గొన్నారన్నారు. ఎంతోమంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ, వారి అంకిత భావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మధుసూదన్ రెడ్డి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి, మల్లం వెంకట్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సోదర భావంతో మెలగాలి

సూర్యాపేట, విశాలభారతి: మహిళలు పనిచేసే ప్రదేశాల్లో సోదరభవం, ఐక్యతతో కలసి పనిచేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసీడిఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా వేధింపుల అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణకు హక్కులు, చట్టాలు ఎన్నో ఉన్నాయని, ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట సోదర భావం, ఐక్యతతో మెలగాలని మహిళలను వివిధ కారణాలతో వేధింపులు, అవమాన పరచడం చేయరాదని సూచించారు. బాధిత మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులు ఉంటే మహిళ కమిటీలకు పిర్యాదు చేయాలని తద్వారా న్యాయం జరిగేలా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో జెడ్.పి సి.ఈ. అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, సి.పి.ఓ కిషన్, డి డబ్ల్యూ వో వెంకటరమణ, డిప్యూటీ సి.ఈ. ఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళ కమిటీలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, విశాలభారతి:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకను టీపీసీసీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ జగన్ నాయక్ నేతృత్వంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సర్వి నరసింహ గౌడ్ ,గ్రామ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



**చౌటుప్పల్, విశాలభారతి :** పట్టణ కేంద్రంలోని హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ పాటి మిది ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు హెూమ్ గుండం పర్యావరణాన్ని కాపాడే విదంగా చెట్ల పంపిణీ మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ మరియు చౌటుప్పల్ నాయకులు పబ్బు రాజు గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు సంధగాళ్ళ నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్, 14వార్డు కౌన్సిలర్ సందగాళ్ళ విజయ సతీష్ గౌడ్, చౌటుప్పల్ ప్రముఖులు మంచికంటి భాస్కర్ గుప్త, ఉడుగు శ్రీనుగౌడ్ బత్తుల విప్లవ్ గౌడ్, మొగుదల రమేష్ గౌడ్,ఉడుగు మల్లేష్ గౌడ్, తాందూరి పరామేశ్, బొడిగే బాలకృష్ణ, దేపా రాజు ముదిరాజ్, గుజ్జల సురేందర్ రెడ్డి, పాశం సంజయ్ బాబు, చెర్కు లింగస్వామి, బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజ్, తూర్పునూరి నర్సింహ గౌడ్, ఉడుగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**కోదాడ, విశాలభారతి :** జాప్యం చేయకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐ వి ఓ) స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ చౌదరి అన్నారు. శనివారం పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఇ సతీష్ బాబుకు ఐ వి ఓ సభ్యులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ నుండి వాయిల సింగారం వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో అటుగా ప్రయాణించే 26 గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని, కొంతమేరకు కంకరపై డస్ట్ పోసి వదిలేయడంతో వచ్చే దుమ్ముతో నరకయాతన పడుతున్నామని అన్నారు. వర్షాలు పడితే గుంతలు ఏర్పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారి దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో కూడా ఇదే సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలు అందించడం జరిగిందని వారికి తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ షేకు శ్రీనివాసరావు, పిఆర్వో షేకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందించాలి



- చింతపట్ల ప్రభుత్వ పాఠశాల సందర్శన,అభినందనలు
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ

**ఇబ్రాహీంపట్నం, విశాలభారతి :** ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చిన వారమవుతామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ తెలిపారు. యాచారం మండలమంలోని చింతపట్ల, నల్లవెల్లి గ్రామాల్లో శనివారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ పర్యటించారు. గ్రామ ప్రజలతో, ఉపాధి హామీ కూలీలతో , గ్రామాలలో తిరుగుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలంటే ఎలా చేస్తే బాగుంటుందో అడిగి తెలుసుకున్నారు. చింతపట్ల గ్రామం లో ప్రభుత్వ బడిని సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో బడులకు సహకారం అందించిన మన ఊరు మన బడి అనే సంస్థను స్థాపించి దాతల సహకారం తో ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తు, వేసవిలో కూడా గ్రామం లోని విధ్యార్థులకు, ఉచిత ఇంగ్లిష్ తరగతులు, వేసవి క్రీడ శిబిరం ఏర్పాటు చేసిన మహ్మద్ సాబేర్ ని అభినందించారు. చింతపట్ల గ్రామం లో రచ్చబండ వద్ద జరిగిన సమావేశం లో విద్యార్థులు, తల్లి తండ్రులతో విద్య అభివృద్ధి గురించి చర్చించారు. ప్రతి గ్రామం లో విద్యావంతులు ముందుకు వచ్చి గ్రామ స్థాయిలో విద్య అభివృద్ధి ప్రణాళిక సంఘాలను ఏర్పాటు చేసి, గ్రామం లో పాఠశాలలు, విద్య అభివృద్ధి కోరకు సహకారం అందించాలని కోరారు. సమాజంలో కేవలం విద్యతోనే కుటుంబ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోఫెసర్ లక్ష్మి నారాయణ , ప్రోఫెసర్ పద్మాజ షా , నిర్మల ,ప్రధానోపాధ్యాయులు జగదీష్ , ఉపాధ్యాయులు మల్లేష్,మహేశ్,మహ్మద్ సాబేర్,సురేష్, దాస్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి



**కోదాడ, విశాలభారతి :** అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం, రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు. శనివారం కోదాడ తిరుమల హాస్పిటల్ లో కాంపాటి కావ్య జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామం వారికి అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన చిలుకూరు మండలం ఆర్లగూడెం గ్రామానికి చెందిన గువ్వల రాము వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమంది పేదవారికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతో మందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఆపద సమయంలో రక్తం ఇచ్చిన రాముకి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

- ఇష్టారీతిగా ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదు
- ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గంధసిరి జ్యోతిబసు



**కురవి, విశాలభారతి :** ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కురవి మండలంలోని ప్రవేటు పాఠశాలలో ఇష్టారీతిగా ఫీజుల పెంచుతున్న అధికారులు మమూళ్ల మత్తులో మునిగిపోతున్నారని అన్నారు. అలాగే ఫీజుల ఇష్టారీతిగా పెంచి, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చెస్తున్నారని అన్నారు. ప్రవేట్ పాఠశాలలో బుక్స్, యూనిఫాం ను యాజమాన్యం ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారని అన్నారు. ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రవేట్ పాఠశాలల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :** యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో అర్చకులు రాఘవేంద్ర శర్మ , నాయకుడు మడెడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో హెూమం తో పాటుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రమశిక్షణ కార్యనిర్వాహన స్వామి భక్తికి ఆంజనేయస్వామి ప్రతీక అని ఆలయ అర్చకులు అన్నారు. గ్రామంలోని 200 మందితో యువకులు పెద్ద ఎత్తున ఆంజనేయ స్వామి జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కొమ్మొనిబావి , బొల్లి గుట్ట తండా , కరిద్దోన్ బావి , పిల్లిపల్లి , అయ్యవారి గూడ, నజ్దిక్ సింగారంలో ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ర్యాలీ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండూరి రామనాథం, సంగెం గణేష్, పోలెపల్లి యాదయ్య, నెర్ర శ్రీశైలం, కొండపురం శ్రీకాంత్, కొండాపురం లక్ష్మణ్, నిఖిల్ కుమార్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, సంతోష్ కుమార్, కొండూరి అంజయ్య, మాతృ మండలి సభ్యులు రుద్రమ్మ, దీపికారాణి, పాల్గొన్నారు..

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నడిగూడెం, విశాలభారతి :** మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాలతో పాటు నడిగూడెం, బృందావనపురం గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బృందావనపురంలో గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ఆలయాల పూజారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల త్యాగం.... ప్రజల మదిలో పదిలం

- బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్
- బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగం మరువలేనిదని ప్రజల మదిలో ఎప్పటికీ వారి స్థానం పదిలంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు , బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ పోరాటంలో ఎందరో మహానుభావులు ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని , వారి త్యాగాలను భావి తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యతన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో త్యాగధనులు ప్రాణాలను వదులుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## సోమన్న ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి



**పాలకుర్తి, విశాలభారతి :** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్షేత్రపాలకుడు అయినటువంటి శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మూల విరాట్ కి పంచామృత చందన అభిషేకములు, స్వామివారికి తమలపాకులు, పుష్పాలంకరణ , వడ మాలతో అష్టోత్తర అర్చన గావించారు. అలాగే ఉత్సవ మూర్తికి విశేష అభిషేకములు, మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోలక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## స్కావెంజర్లను నియమించాలి

- ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు



**అనంతగిరి, విశాలభారతి :** స్కూళ్లు రీ ఓపెన్ కానున్న నేపథ్యంలో అన్ని బడులకు స్కావెంజర్లను నియమించాలని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. దాదాపు నెలన్నర నుంచి స్కూళ్లకు సెలవులు ఉన్నాయని, ప్రస్తుతం వాటిని శుభ్రం చేసుకోవాల్సి ఉందన్నారు. గతంలో సర్వీస్ పర్సన్ను తొలగించి,ఆ బాధ్యతలను గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. అయితే, ఆ ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో అమలు కాలేదని వాపోయారు. జూన్ 1 నుంచి బడిబాట ప్రారంభం అయ్యాయి కాబట్టి సాధ్యమైనంత త్వరగా స్కావెంజర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆత్మవిశ్వాసమే అన్నింటినీ జయిస్తుంది

- పోటీ పరీక్షల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ఆచార్య దార్ల




**శేరిలింగంపల్లి,విశాలభారతి :** మనకున్న ఆత్మవిశ్వాసమే మనల్ని అన్ని విజయాల్ని సాధించేలా చేస్తుందని, పోటీపరీక్షలకు అత్యంత ముఖ్యమైనది నిరంతర అధ్యయనం,సూక్ష్మపరిశీలన, ఆత్మ విశ్వాసమేనని, అవి ఉంటే ప్రతి ఒక్కరూ విజేతలవుతారని హెచ్ సియు తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. డి.కె.ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), నెల్లూరు వారు శనివారం నుండి జూమ్ ఆన్లైన్ వేదికగా ఎం.ఏ.తెలుగు ప్రవేశపరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం ఉచితంగా జూన్ ఒకటో తేదీ నుండి తొమ్మిదవ తేదీవరకు నిష్ణాతులతో శిక్షణనిప్పించే కార్యక్రమాన్ని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం అన్ని విద్యాసంస్థల్లోను ప్రవేశాలన్నీ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారానే జరుగుతున్నాయనీ, ఉభయ రాష్ట్రాలు, సెంట్రల్ యూనివర్సటీలలో ఎం.ఏ తెలుగు చదవాలంటే క్రమబద్ధమైన అధ్యయనం అవసరమనీ, అది ఇలాంటి నిష్ణాతులు ఇచ్చే శిక్షణ, ఉపన్యాసాల వల్ల విజయాన్ని సాధించుకోవచ్చునని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరించారు. పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసేవారికంటే, దాని ద్వారా తాను విజయం సాధిస్తాననే ఆత్మవిశ్వాసమే అన్నింటికీ మూలమని గుర్తించుకోవాలన్నారు. గతంలో కూడా పరిశోధకులకు ఉపయోగపడే పరిశోధన పద్ధతులపైనా ప్రత్యేక ప్రసంగాలను ఏర్పాటు చేసిన డి.కె.ప్రభుత్వ మహిళా కళాశాల వారే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పేద, మధ్యతరగతి ప్రతిభావంతులకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమంగా ఆయన వ్యాఖ్యానించారు. మంచి కార్యక్రమాలు చేస్తున్న తెలుగుశాఖను కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.గిరి అభినందించి, ఈ ప్రసంగాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమాన్ని కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డా.కె.కరుణశ్రీ సమన్వయం చేస్తున్నారు. ఈ తొమ్మిది రోజుల పోటీ పరీక్షల శిక్షణా శిభిరంలో డా.ఎస్.ఎల్.వి. ఉమామహేశ్వరరావు, డా.జి.పద్మప్రియ, డా.కె.ఈశ్వరమ్మ, డా. కె.కరుణశ్రీ, డా.ఎస్.దివిజాదేవి, డా.కెవిసత్యనారాయణ, డా.వై.దివ్య, శ్రీ ఆర్ ,వెంకట్రావు తదితులు వివిధ అంశాలపై ప్రసంగిస్తారు. తెలుగు వ్యాకరణం, అలంకారశాస్త్రాలు, ఛందస్సు, భాషాశాస్త్రం, ప్రాచీన, ఆధునిక సాహిత్యాలపై ఈ ప్రసంగాలు కొనసాగుతాయని కార్యక్రమ సమన్వయ కర్త డా.కె.కరుణశ్రీ తెలిపారు. ఈ ప్రసంగాలన్నీ యూట్యూబ్ లో కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని, దాని ద్వారా వివిధ పోటీ పరీక్షలకు కూడా ఉపయోగపడతాయని నిర్వాహకులు వివరించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**పినపాక, విశాలభారతి :** రామభక్త హనుమాన్ జయంతి వేడుకలు పినపాక మండలంలో గల జానంపేట, తొగ్గుడెం, ఈ.బయ్యారం పోతురెడ్డిపల్లి ఆంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. జానంపేట ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు, యజ్ఞాలను నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అభయాంజనేయ స్వామి ఆలయంలలో ఉదయం నుంచి భక్తులు చేరుకుని స్వామిని దర్శించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమంతుని ఈ నామాలు ప్రయాణం, నిద్రపోయే ముందు స్మరించినవారికి మృత్యుభయం ఉండదని వారికి సర్వత్ర విజయం లభిస్తుందని భక్తులు విశ్వాసంతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## స్నేహితుడికి ఆర్థికసాయం

పాలకుర్తి, విశాలభారతి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫోటోగ్రాఫర్ కు తోటి ఫోటోగ్రాఫర్లు అండగా నిలబడ్డారు. మిత్రుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం చేసి మంచి మనసు చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన ఎలిగేటి సోమన్న ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మండలంలోని పలువురు ఫోటో గ్రాఫర్లు శనివారం బాధిత ఫోటోగ్రాఫర్ ను పరామర్శించి రూ.10 వేల సాయం అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి సాయం కావాలన్నా చేస్తామని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. మిత్రుడికి సాయం చేసిన వారిలో జీడీ సంజయ్, బొమ్మగాని ప్రదీప్ కుమార్, రాపోలు రామ్, రాపోలు లక్ష్మణ్, గజ్జి రాజు, గుడికందుల నరేష్, శ్రీకాంత్ , మహేష్ మొగుల ప్రదీప్, శేఖర్, మధు, బాబు, సురేష్ ఉన్నారు.



## తాడుబండ్ హనుమాన్ దేవాలయంలో సునీతమహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**విశాలభారతి, కంటోన్మెంట్ :** ఎన్నికల్లో గెలిచేలా దేవుడి అనుగ్రహం కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రయత్నాలు చేస్తుంది. పార్లమెంట్ పరిధిలో ఉన్నా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంది.కాగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తాడుబండలోని హనుమాన్ ఆలయానికి విచ్చేసిన మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేకం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి బలవంతరెడ్డి,సదానంద్,మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి

GENERAL NEWS

Vishalabharathi Telugu Daily

www.ishalabharathi.comy

epaper: vishalabharathi.comy

జనరల్ న్యూస్





## విత్తన డీలర్లకు అవగాహన కార్యక్రమం

**పాలకీడు, విశాలభారతి :** మండల కేంద్రంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో రైతు వేదిక నందు మండల టాస్క్ ఫోర్స్ టీం విత్తన డీలర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ డీలర్ స్టాక్ రిజిస్టర్ మెయింటెయిన్ చేయాలని కోరారు. రైతులకు కావాల్సిన వరి విత్తనాలు, పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతులకు ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా విక్రయించాలని కోరారు. విత్తనాలు విక్రయించేట ప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్ రాసి ఇవ్వాలని ఆదేశించారు. మండలంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నర్సయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్, వెంకటేష్, శారద, డీలర్లు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- నాణ్యమైన విత్తనాలనే అమ్మాలి - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**పాలకుర్తి, విశాలభారతి :** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలుంటాయని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హెచ్చరించారు. శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పెద్దవంగర మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులో ఉన్న విత్తనాలు, ఎరువులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని షాపు ఓనర్లకు సూచించారు. కల్తీ ఎరువులు అమ్మితే చట్టపరమైన చర్యలుంటాయని, రైతులకు సరిపోయేలా పెద్ద మొత్తంలో ఎరువులను అందుబాటులో ఉంచాలని అన్నారు. సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద వంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేశ్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చిహ్నం జోలికి వెళ్లడం అవసరమా..?

**- సిపిఐ నాయుడు సూటి ప్రశ్న**



**పాలకీడు, విశాలభారతి :** తెలంగాణ చిహ్నం జోలికి వెళ్లకపోవడమే మంచిదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో సిపిఐ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, అనేక సమస్యలు అపరిష్కృతంగా తిష్ట వేసుకుని ఉన్నాయని ప్రధానంగా గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల పంపిణీ జరగలేదని, ఇండ్లు ఇళ్ల స్థలాల సమస్య అలాగే ఉన్నదని రైతాంగానికి గిట్టుబాటు ధర లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని నకిలీ విత్తనాలు నకిలీ పురుగుమందులతో రైతాంగం ఎంతగానో నష్టపోయి ఉన్నారని సాగర్ కాల్వ చివరి భూములకు నీరు అందక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.

## సింగరేణి కార్మికుని ఔదార్యం



**మణుగూరు విశాలభారతి:** ఓసి 2 డి సి ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తున్న డి వెంకటేశ్వర్లు తమ తండ్రి దాసరి రాములు జ్ఞాపకార్థం శనివారం మణుగూరు మండల పరిధిలోని నిర్వాసిత పెద్దిపల్లి గ్రామంలో వలస గొత్తి కోయల కుటుంబాల మహిళలకు దుస్తులు మరియు 50 మంది గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు తమ పూర్వీకుల జ్ఞాపకార్థం తన శక్తి మేరకు నిరుపేదలకు దుస్తులు మరియు భోజనాలు ఏర్పాటు చేయటం తన బాధ్యతగా గుర్తెరిగి తన కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నానని సింగరేణి నిర్వాసిత పెద్దిపల్లి వలస ఆదివాసీలకు దుస్తులు మరియు భోజనాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది అన్నారు. అన్ని విధాలుగా సహకరించిన సింగరేణి సేవా సమితి సభ్యులకు ఆయన కృతజ్ఞతను తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వర్లు కుమారుడు విశ్వజిత్, విశ్వతేజ,మణిదీప్ సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్, నందు, గ్రామస్తులు మడకం బాబురావు, రోజా, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమవీరులకు అండేది?

- కాంగ్రెస్ సర్కార్ ఉద్యమకారులను ఆదుకోవాలి
- జేఏసీ నేత కొంతం యాదిరెడ్డి కన్నీటి గాథ



**తుర్కయంజాల్,విశాలభారతి :** స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, స్వీయ గౌరవం కోసం సుదీర్ఘకాలం సాగిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం దేశ చరిత్రలోనే అత్యంత పేరెన్నికగన్నది. సుమారు ఆరు దశాబ్దాల పాటు వివిధ రూపాలలో ఈ ఉద్యమం సాగింది. ఉమ్మడి రాష్ట్రంలో అణచివేత, వెట్టిచాకిరి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా సాగిన పోరాటం చివరికి లక్ష్యం చేరుకుని సొంతరాష్ట్ర కల సాకారమైంది. అయితే ప్రత్యేక రాష్ట్రం వచ్చి పదేండ్లు గడిచినా.. ఉద్యమ ఆకాంక్షలు ఇప్పటికీ నెరవేరలేదంటున్నారు ఉద్యమకారులు.

### 'ఉద్యమకారుల ఊసేది'

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది ముందుండి పోరాడారు. కొందరు తమ ఆస్తులు పోగొట్టుకున్నారు. లాఠీల దెబ్బలు తిన్నారు. జైళ్ల పాలయ్యారు. స్వరాష్ట్ర ఆకాంక్షను పొందిన సంతోషం ఉన్నా... రాష్ట్రం కోసం పోరాడిన వారి గురించి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయం. అయితే ఏ సందర్భంలోనైనా తమకు గుర్తింపు లభించకపోతుందా అని ఆశగా ఎదురుచూడటమే వారికి మిగిలింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినం సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తెలంగాణ పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన అప్పటి జేఏసీ నేత కొంతం యాదిరెడ్డి గురించి ప్రత్యేక కథనం..

స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా సాగిన ఉద్యమంలో ఇబ్రహీంపట్నం నుంచి కీలకంగా వ్యవహరించిన వారిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లికి చెందిన కొంతం యాదిరెడ్డి ఒకరు. కేసీఆర్ ఉద్యమ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఆయన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. అలాగే తెలంగాణ జేఏసీ తరపున ప్రొఫెసర్ కోదండరామ్ ఏ పిలుపునిచ్చినా ఉద్యమకారులను ఏకం చేసి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేలా యాదిరెడ్డి కృషి చేసేవారు. ఉమ్మడి హయత్‌నగర్ జేఏసీ చైర్మన్‌గా ఎన్నో కార్యక్రమాలను విజయవంతం చేసిన ఘనత ఆయనది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలపై పుట్టం పురుషోత్తం చేపట్టిన పాదయాత్రకు ఇబ్రహీంపట్నం ప్రాంతంలో యాదిరెడ్డి అన్నీ తానై నిలిచారు. తన సొంత ఖర్చులతో, స్వగృహంలో పాదయాత్రగా వచ్చినవారికి భోజన ఏర్పాట్లు చేసి, కోదండరామ్ మన్ననలు పొందారు యాదిరెడ్డి. అదే విధంగా రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉమ్మడి హయత్‌నగర్ మండలం తుర్కయంజాల్ నుంచి యాదగిరిగుట్ట వరకు మహాపాదయాత్ర చేపట్టి ఈ ప్రాంతంలో ఉద్యమానికి యాదిరెడ్డి ఊపిరిలూదారు.

### 'ఆస్తులు పోగొట్టుకొని...'

రాష్ట్ర సాధనకంటే తనకేవీ ముఖ్యం కాదనుకున్నారు యాదిరెడ్డి. తన, మన అనే తేడాలేకుండా స్థిర, చరాస్తులను పోగొట్టుకున్నారాయన. ఈ క్రమంలో నల్గొండ జిల్లా మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలో తన భార్య సునీత పేరుమీద ఉన్న రెండెకరాల భూమిని అమ్మేసి ఉద్యమానికి దారపోశారు యాదిరెడ్డి. ఇంట్లో ఉన్న బంగారాన్ని, తన ఆదాయాన్ని మొత్తం ఉద్యమానికే కేటాయించారాయన. అలాగే జేఏసీ పిలుపులో భాగంగా ధర్నాలు, రాస్తారోకోలు, రైల్‌రోకోలు నిర్వహించారు. ఇంత చేసినా ఆయనకు దక్కింది ఏమీ లేదని వాపోతున్నారు యాదిరెడ్డి. రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా నేటికీ సేవలందిస్తున్నారు యాదిరెడ్డి. ఉద్యమకారుల సమస్యలపై గళమెత్తుతుతున్నారు. అయితే పేదరికం కారణంగా ఇల్లు గడవడం లేదని వాపోతున్నారు. తన కుమారుడి నెలజీతంపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన ఉద్యమకారులు ఇప్పుడు అసంతృప్తిలోనే ఉన్నారు. ఆది నుంచి అన్ని తామై తెలంగాణ కోసం పోరాడి సర్వం పోగొట్టుకున్నామని... అయినా తమ ఆశలు అడియాశలే అయ్యాయంటున్నారు. పార్టీల పరంగా పదవులు లేకపోయినా తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు అయినా లేదని వాపోతున్నారు.

'బోగాలు అనుభవిస్తున్న ఉద్యమ ద్రోహులు' త్యాగాలు ఉద్యమకారులు చేస్తే.. బోగాలు ఉద్యమ ద్రోహులు అనుభవిస్తున్నారని ఉద్యమనేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్లు పూర్తి అయినప్పటికీ ఉద్యమకారులకు గుర్తింపు లేదని, ఆనాటి ఉద్యమనేత కేసీఆర్ పిలుపు మేరకు పోరాడి రాష్ట్రాన్ని సాధించామని.. అలాంటి తెలంగాణలో ఉద్యమకారులకు స్థానం లేకపోవడం బాధాకరమంటున్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు సరైన ప్రాధాన్యమివ్వకపోవడం శోచనీయమని, ఉద్యమ ద్రోహులకు పదవులిచ్చి గౌరవించడం బాధాకరమంటున్నారు.

### 'కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలి'

ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్... ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని యాదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తుందని నమ్ముతున్నామన్నారు. ఉద్యమంలో ఆస్తులు నష్టపోయామని, అనేక రకాల కేసుల్లో ఇరుక్కుపోయామని, ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి గౌరవించాలని యాదిరెడ్డి అంటున్నారు.

## ఓయూలో ఘనంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్ ,విశాలభారతి :** ఉస్మానియా యూనివర్సిటీ కాంగ్రెస్ విద్యార్థి నాయకుడు వేముల వీరేశం అనుచరుడు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి, 300 మంది విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. అర్జున్ రావు కుతాడి వీరేశం తో ఉన్న వ్యక్తిగత అనుబంధంతో రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ తరం ఆదర్శంగా తీసుకోగలిగిన నాయకులలో అట్టడుగు వర్గాల నుండి విలువలు విశ్వసనీయతో ఎదిగిన నాయకుడు వేముల వీరేశం అని అన్నారు. సీనియర్ విద్యార్థి నాయకులు బండి శ్రీనివాస్, జంపాల రాజేష్, నవీన్ యాదవ్ వీరేశం తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని కార్యక్రమం నిర్వాహకుడు వలిగొండ.నరసింహ మాట్లాడుతూ. అనునిత్యం విద్యార్థి ,నిరుద్యోగులు, యువత ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు వేముల వీరేశం ని మరియు పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో నిర్లక్ష్యానికి గురైన ఉస్మానియా యూనివర్సిటీ నిధులు నియామకాలు, విద్యా వ్యవస్థ బడ్జెట్ గురించి మొట్టమొదటిసారి అసెంబ్లీలో మాట్లాడి, ముఖ్యమంత్రితో మాట్లాడి యూనివర్సిటీ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ప్రత్యేకంగా విన్నర్స్ పబ్లికేషన్ అధినేత ప్రసన్న హరికృష్ణ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, సోపంగి అఖిల్ ,పార్థు, వీరేష్, వేదాంథ్ మౌర్య, చంద్రశేఖర్, జీ నవీన్, ప్రవీణ్ ,ప్రసాద్ ,మహిపాల్ మధు ,వినయ్, గణేష్, భూమన్న,రవి ,విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**- ఇష్టారీతిగా ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదు**

**- జిల్లా కన్వీనర్ పట్ల మధు**



**మరిపెడ, విశాలభారతి :** ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని %వాఖీ×% జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. మరిపెడ మండలంలోని ప్రవేటు పాఠశాలలో ఇష్టారీతిగా ఫీజుల పెంచుతున్న అధికారులు మమూళ్ల మత్తులో మునిగిపోతున్నారని అన్నారు. అలాగే ఫీజుల ఇష్టారీతిగా పెంచి,తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చెస్తున్నారని అన్నారు.ప్రవేట్ పాఠశాలలో బుక్స్ ,యూనిఫాం ను యాజమాన్యం ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారని అన్నారు. ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రవేట్ పాఠశాలల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం : బండి రమేష్



**విశాలభారతి, కూకట్ పల్లి :** మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం ను కాంగ్రెస్ పార్టీ వ ా న స ్ త ం గ ి త ె ం చేసుకుంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జోస్యం చేప్పారు.పార్లమెంటు ఎన్నికల లెక్కింపు ఈనెల 4 వ తేదీన నిర్వహించనున్న దృష్ట్యా పార్లమెంటు పరిధిలోని మేడ్చల్, మల్కాజ్ గిరి, కూకట్ పల్లి, కంటోన్మెంట్, ఉప్పల్,%వా.దీ% నగర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి కౌంటింగ్ ఏజెంట్లుగా వెళ్తున్న వారికి అవగాహన సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్లమెంటు ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్, ఉప్పల్, కూకట్ పల్లి నియోజకవర్గాల ఇంఛార్జ్ లు, కొలన్ హన్మంత రెడ్డి,మందుమల పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు లక్ష్మీకాంత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, వెంకట్ యాదవ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య దార్లకు దళిత విద్యార్థి సంఘం సన్మానం



**శేరిలింగంపల్లి,విశాలభారతి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖలో గత మూడేళ్లుగా అధ్యక్ష బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా హెచ్ సియు దళిత విద్యార్థి సంఘం ( డి ఎస్ యు) శనివారం ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉండడంతో పాటు, పరిశోధకులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని సభకు అధ్యక్షత వహించిన డి ఎస్ యు అధ్యక్షులు సిలపాక వెంకటాద్రి అన్నారు. ఒకవైపు అధ్యక్ష బాధ్యతలతో పాటు విద్యార్థులకు అందుబాటులో ఉంటూనే నిత్యం తన రచనలను కొనసాగించిన ఆచార్య దార్ల పరిశోధక విద్యార్థులకు ఆదర్శనీయులని కన్వీనర్ వేణు వ్యాఖ్యానించారు. పరిశోధకులు విద్యార్థుల సమస్యలను కూడా తెలిసి వారిని ఇబ్బంది పెట్టకుండా పోటీ పరీక్షలకు తయారవుతున్నా పరిశోధనలు మాత్రం పూర్తి చేయాలని ప్రోత్సాహించేలా చేసే సహృదయశీలి దార్ల వెంకటేశ్వరరావు అని ప్రధాన కార్యదర్శి ఈర్ల కమలాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.యు సభ్యులు రమేష్, పురుషోత్తం, రానా,భాస్కర్, బిరున్,కుమార్ రాజా, కిరణ్,నాగరాజు,మౌనిక, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన సీఎం, మంత్రి



**నకిరేకల్, విశాలభారతి:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఎంతో కలిసి రాజ్ భవన్ లో గవర్నర్ రాధాకృష్ణన్ ని కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే వీరేశంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జానారెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు

## పటాన్ చెరులో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**పటాన్ చెరు,విశాలభారతి :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని శాంతి నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, జేపీ కాలనీ శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భగవాన్ ఆంజనేయుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే వేముల జన్మదిన వేడుకలు

**చిట్యాల,విశాలభారతి :** చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా గ్రామం లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే ఫోటోతో ఉన్న భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. అనంతరం నకిరేకల్ లో జరిగే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలకు భారీగా తరలివెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు యాకారి లింగస్వామి,ఆవుల యాదయ్య, పంతంగి నాగవచారి, కక్కిరేణి లింగయ్య,లగ్గోని సోమలింగం,లక్ష్మారెడ్డి, బుంగ కిరణ్, వర్ధం అయిలయ్య, ఆవుల చిన్న అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి



**బాల్కొండ,విశాలభారతి :** వరద కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.మోర్తాడ్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మోర్తాడ్ గ్రామం కెసిఆర్ కాలనీకి చెందిన కూరగాయల సుధాకర్(34), గత కొంత కాలంగా మద్యానికి బానిసై,మానసిక స్థితి భాగలేకా శుక్రవారం ఇంటి నుండి వెళ్ళిపోయి మోర్తాడ్ గ్రామ శివారులోని వరద కెనాల్ లో పడి మృతిచెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## పెళ్లిరోజు సందర్భంగా కౌన్సిలర్ కు సన్మానం



**వనపర్తి విశాల భారతి :** ప్రజాక్షేత్రంలో నిర్విరామంగా ప్రజాసేవలో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధి, కౌన్సిలర్ బాపన్ పల్లి వెంకటేష్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, పలువురు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వార్షికోత్సవ వేడుకల్లో కేక్, స్వీట్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గజ్జెల రాజు, కోయిలకొండ ఉదయ్, సూరి, విశ్వం బాబు, సురేష్, కందికోట శీను, మేకల చంద్రయ్య పలువురు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి బాలిక మృతి



**బాల్కొండ,విశాలభారతి :** నిలిపి ఉన్న ట్రాక్టర్ కింద పడి బాలిక మృతిచెందిన సంఘటన బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పూరాణిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బ్రహ్మ రౌతు సంతోష్ పెద్ద కుమార్తె చిన్నారి కల్పిత (9) ఇంటి సమీపంలో ఎరువు నింపేందుకు నిలిపి ఉంచిన ట్రాక్టర్ పై ఎక్కి ఆడుకుంటుంది.ఈ క్రమంలో ఒక్కసారి ట్రాక్టర్ ముందుకు కదిలింది.బయపడి పోయిన బాలిక ట్రాక్టర్ పై నుండి కిందికి దూకింది.కింద పడిన బాలికపై నుండి ట్రాక్టర్ టైర్ వెళ్లడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. బాలిక తల్లిదండ్రుల నుండి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.బాలిక మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

## తీర్థంకర్ మహావీర్ యూనివర్సిటీలో అడ్మిషన్స్ ప్రారంభం

- మెరుగైన విద్య %ఐఠ%తోనే సాధ్యం
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- చింతల భరత్ రెడ్డి

**చిగురుమామిడి, విశాల భారతి :** టీ యు యం యూనివర్సిటీ (మర్దాబాద్ నియర్ ఢిల్లీ)లో మెరుగైన విద్య టీఎంయూ యూనివర్సిటీలో విద్యార్థులకు మెరుగైన విద్యా అందిస్తున్నామని సౌత్ ఇండియా ప్రతినిధ ులు చింతల భరత్ రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ బిఎస్సి అగ్రికల్చర్ బీఎస్సీ ఫోరెన్సిక్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని,పర్సంటేజ్ బాగున్న వారికి ప్రత్యేకమైన స్కాలర్షిప్లు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ కి ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గల విద్యార్థు లు అడ్మిషన్లు పొందాలని కోరారు.పూర్తి వివరాలకు 7338407991, 9154097528 ఈ నెంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.



# డంపింగ్ యార్డ్‌లో మెడిసిన్ కలకలం

- కాలం చెల్లిన డ్రగ్స్ మందులు డంపింగ్ యార్డ్ లో దర్శనం
- డ్రగ్స్ మందులు మంటల్లో అంటుకుంటే ప్రజల ప్రాణాలకు ముప్పు

**వనపర్తి విశాల భారతి :** పూర్వం రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం అంటే చాలామందికి గిట్టేది కాకపోయేది. సర్కారు దవాఖానకు నేను రానంటూ రాసిన రచయితలు ఎందరో... ఆధునిక మార్పులతో వైద్యో నారాయణ హరిగా పిలువబడుతున్న రోజులొచ్చాయి. ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యం అందించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు వెచ్చించి వైద్య సేవలో అందిస్తున్నారు. చిన్న పిల్లలను మొదలుకొని పండు ముసలోళ్ల వరకు డ్రగ్స్ మందులు వాడడం తప్పడం లేదు. వనపర్తి జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్య నీడల్లో పనిచేస్తున్న తీరును ప్రజలు, ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వ్యాధిగ్రస్తులు వైద్య సేవల కోసమే వచ్చి మందులు తీసుకుపోతుంటారు. కొన్ని సందర్భాలలో ఓపి సమయం ముగిసిందంటే ప్రైవేటు మెడికల్ షాపులో కొనుక్కునే పరిస్థితి అప్పుడప్పుడు దాపరిస్తుంటుంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం నీడల్లో ప్రభుత్వ డ్రగ్స్ మందులు డంపింగ్ యార్డ్ లో దర్శనం ఇవ్వడం ఏ అధికార నిర్లక్ష్యమని, ఎవరి పర్యవేక్షణ లేకపోవడంతో ఈ తతంగం పై పలు అనుమానాలకు తావునిస్తుంది.



### రిటర్న్ ధ్యాసమరిచారా..? లేక చేసిన తప్పును దాటివేసే ప్రయత్నమా:

ప్రభుత్వ వైద్య రంగంలో డ్రగ్స్ మందులు వినియోగం చాలా కీలకమైన ఘట్టం. వనపర్తి జనరల్ ఆసుపత్రిగా కొనసాగుతున్నంతకాలం డ్రగ్స్ మందుల కాల పరిమితిన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పర్యవేక్షించి, చెల్లుబాటు కానీ డ్రగ్స్ మందులను ముందుగానే గుర్తించి సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ కు రిటర్న్ చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల ప్రకారం అన్నీ తెలిసిన వైద్య అధికారుల నిర్లక్ష్యం ఇలా దాపరిస్తుందని ఎవరు అనుకోరు. వనపర్తి డంపింగ్ యార్డ్ లో వేల కొద్దిగా డ్రగ్స్ మందుల స్లిప్పులు దర్శమిచ్చాయి. డంపింగ్ యార్డ్ లో అనుకోని సమయంలో నిప్పు అంటుకొని అందులో డ్రగ్స్ మందులు కాలితే వాటి నుంచి వెలువడే విషవాయువు ప్రజల ప్రాణాలకు, నోరులేని మూగజీవాలకు సైతం ప్రాణప్రయమే అని చెప్పాలి. కాలపరమితి ముగిసిన డ్రగ్స్ మందులను సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ కు రిటర్న్ చేయాలన్న ధ్యాస అధికారులు మరిచారా..!! లేక వారు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడం కోసం డంపింగ్ యార్డ్ కి తరలించారా అన్నదానిపై పలు అనుమానాలకు తావునిస్తోంది. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరుగుతున్న అధికారుల నిర్లక్ష్య నీడలకు , వారు చేస్తున్న తప్పిదలాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి జరిగిన తప్పిదలాలు పునరావృతం కాకుండా చూడాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వైద్య నిపుణులు కోరుతున్నారు.

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి:

డంపింగ్ యార్డ్ లో డ్రగ్స్ మందులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుండడం అధికారులు చేసిన తప్పులే అని కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేష్ అన్నారు. ప్రభుత్వ నిబంధనలో ప్రకారం అధికారులు ప్రభుత్వం పంపిణీ చేస్తే మందులను బయటకు పడేయడం సరైనది కాదు. బాధితులు ఎవరైనా వారిపై చర్యలు తీసుకోవాలి. డ్రగ్స్ మందులను బహిరంగ ప్రదేశాలలో పడేయడం వల్ల ప్రజలకు మూగజీవులకు ప్రమాదం అని అన్నారు.

## నేడు బీజేపీ ఆఫీస్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- తమ సహకారంతోనే తెలంగాణ బిల్లు
- ప్రజలకు తెలియజేయాలని నిర్ణయం
- ఉద్యమకారులకు సన్మానం
- అమరవీరుల కుటుంబాలను కలవాలని ప్లాన్
- కార్యక్రమానికి ప్రతి కార్యకర్త హాజరవ్వాలని పార్టీ ఆదేశం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం నిర్వహించనున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో, అన్ని ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి ఘ నంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర శాఖ నిర్ణయించింది. ఈ కా ర్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆదేశించింది. రాష్ట్ర ఆవిర్భా వంలో భారతీయ జనతా పార్టీ పాత్ర ప్రముఖమైనదనే విషయాన్ని ప్రజలకు వివరించాని నిర్ణయించింది. తమ పార్టీ సహకారంతోనే పార్లమెంటులో బిల్లు పాస్ అయిన విషయాన్ని వివరించనుంది. తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన అనేక కార్యక్రమాల్లో బీజేపీ సంఘీభావం తెలియజేసిన విషయాన్ని వివరించనుంది. ఉద్యమంలో గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తల నుంచి జాతీయ స్థాయి నాయకుల వరకు ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పనుంది. రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ఉద్యమకారులను సన్మానించడం తో పాటు ఉద్యమంలో అసువులుబాసిన, ఆత్మ బలిదానాలు చేసు కున్న కుటుంబాలను కలవాలని బీజేపీ నిర్ణయించింది. ఇదిలా ఉండగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించే వేడుకలకు రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేయనున్నారు.

# పదవికి విరమణ.. ప్రజాసేవలకు కాదు

- పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు సత్కారం
- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తి విశాల భారతి:** సుదీర్ఘ కాలంగా పోలీస్ సేవలో ప్రజల కోసం ఎన్నో సేవలు చేసిన పోలీసులు, పదవికి విరమణ కానీ, ప్రజాసేవలో కొనసాగాలని జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి అన్నారు. శనివారం పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన వెంటకేశ్వర్ రెడ్డి, ఏఎస్సై పానగల్, ఎస్ గోపాలరెడ్డి, ఏఎస్సై మదానాపూర్ , ఎం చెన్నయ్య, హెడ్ కానిస్టేబుల్ పెద్దామండడి, జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నిన్నటితో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగిందని గత 35 సంవత్సరాల 4 నెలల 27రోజులు క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ పొందిన వారి కుటుంబ సభ్యులు, అడినల్ ఎస్పీ ఏఆర్ వీర రెడ్డి ,డీఎస్పీ జె.వెంకటేశ్వరరావు రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆసుపత్రి కార్మికులను పస్తులు ఉంచడం సబబు కాదు

- మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి
- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేశ్ కి ఏఐటీయూసీ వినతి

**వనపర్తి విశాల భారతి :** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, యంసిఎచ్ పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనం చెల్లించకుండా అంబియన్స్ ఏజెన్సీ అక్రమాలపై జరుగుతున్న విచారణ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి బృందం జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనంలో తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నరేష్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.. ఆసుపత్రి కార్మికులకు సకాలంలో వేతనాలు అందించడంలో అంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులు తీవ్రమైన నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తూ కార్మికులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళితే అంబియన్స్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరుగుతున్నదని కొంత ఓపిక పట్టాలని అడిగిన ప్రతిసారి అంటూన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోరి ఏప్రిల్ నెల వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిన ఆస్పత్రి కార్మికులకు పస్తులు తప్పడం లేదని వాపోయారు. ఏజెన్సీ పై జరుగుతున్న అధికారుల విచారణకు సహకరిస్తామని కానీ మూడు నెలలకు వేతనాలు లేకపోవడం చేత ఇంటి అద్దెలు నెలవారి ఈఎంఐ లు, ఈనెల 12 నుంచి విద్యాసంస్థలు ప్రారంభమవుతున్నాయని పిల్లల ఫీజులకు కార్మికులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని కనుక మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్, ఏఐటియుసి నాయకులు జే. చంద్రయ్య, వరుణ్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

**భీమదేవరపల్లి విశాల భారతి :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలం లోని పలు గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను ఏఈవో నాగరాజుతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎరువులు, విత్తనాలను, రిజిస్టర్లను పరిశీలిం చారు. లైసెన్సు కల్గిన డీలర్ వద్దనే విత్తనాలు కొనాలని రైతులకు సూచిం చారు. కొనుగోలుకు సంబంధించి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని నిర్వాం కులను హెచ్చరించారు. ఈ తనిఖీలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

